వృథాగా పోతున్న తాగునీరు

పైపులైను మరమ్మత్తులకు గురై లీకవుతున్న నీరు

రోడ్డుపై వృథాగా పోతున్న తాగునీరు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట, నక్కపల్లి మండలాలకు తాగునీరు అందించే పైపులైను తరుచూ మరమ్మ తులకు గురై తాగునీరు వృథాగా పోతుంది. అసలే వేసవికాలం నీటి ఎద్దడి ఏర్పడే సమయంలో తాగునీరు వృథాగా పోతుంటే గ్రామాలకు సరిపడా తాగునీరు అందడం లేదని ప్రజలు వాపోతున్నారు. తుని నియోజకవర్గంలోని రేఖవానిపాలెం సమీపంలో బోరు నుండి పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ట్యాంకుకు తాగునీరు సరఫరా జరిగి అక్కడి నుండి పైపులైను ద్వారా మండలంలోని సీతారాం పురం, నక్కపల్లి మండలంలోని దేవవరం, ఒడ్డిమెట్ట, చినరామభద్రాపురం గ్రామాలకు పైపులైను ద్వారా తాగునీరు అందిస్తున్నారు. అయితే పట్టణంలోని మెయిన్‌రోడ్డు పక్కగా వెళ్లే పైపులైను తరుచూ మరమ్మత్తులకు గురై తాగునీరు వృథాగా పోతుంది. వృథా అయిన తాగునీరు చూస్తే మెయిన్‌రోడ్డు అంతా వర్షం కురిసినట్లు నీరు నిలిచిపోయి కనిపిస్తుంది. ముఖ్యంగా కన్‌టోన్‌మెంటు ఏరియా నుండి లక్ష్మీ థియేటర్ వరకు ఉన్న ప్రాంతంలోనే తరుచూ పైపులైన్లు మరమ్మత్తులకు చేరుకుంటున్నాయి. ఈ ప్రాంతంలో వారానికి ఒకసారి అయినా పైపులైను మరమ్మతులకు చేరుకొని తాగునీరు వృథాగా పోతుండడంతో గ్రామాల్లో ప్రజలకు తాగునీరు సక్రమంగా అందడం లేదు. ఈవిషయమై ఆర్ డబ్ల్యు ఎస్ జెఈ మనోజ్ కళ్యాణ్‌ను ప్రశ్నించగా పైపులైనుకు మరమ్మత్తు పనులు చేయిస్తామని తెలిపారు. పైపులైను శిథిలావస్థకు చేరుకోవడంతో తరుచూ మరమ్మతులకు గురవుతుందని తెలిపారు. పైపులైను పూర్తిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రతిపక్షాల కుట్రతోనే వాలంటీర్ల సేవలకు బ్రేక్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రతిపక్షాల కుట్రతోనే ఎన్నికల కమిషన్ వాలంటీర్ల సేవలకు బ్రేక్ ఇచ్చిందని ఎంపీ బిశెట్టి సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడిచిన 58 నెలలుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఇంటికి చేరుస్తున్న వాలంటీర్లపై ప్రతిపక్షాలు, వాటికి సంబంధించిన వ్యక్తులు కుట్రపూరిత కేసులు పెట్టి, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేసి వారి సేవలను అడ్డుకున్నారని ఆరోపించారు. వృద్ధులు, వికలాంగులు, కిడ్నీ బాధితులకు ప్రతినెల తెల్లవారే ఇంటికి వచ్చి మరీ పింఛన్లు ఇస్తున్న వాలంటీర్లను ఆ సేవలు నుంచి తప్పించడంతో ఈనెల పింఛన్లు తీసుకోవడానికి వృద్ధులు చాలా ఇబ్బందులు పడ్డారని, కొన్నిచోట్ల వృద్ధులు మరణించారని తెలిపారు. వాలంటీర్లు పింఛన్ ఇచ్చేటప్పుడు ప్రభుత్వానికి సహకరించాలని చెబుతారే మోనన్న భయంతోనే ప్రతిపక్షాలు కుట్రకు పూనుకున్నాయని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని ఇలాంటి సేవలను మరింత మెరుగుపరిచి అద్భుత పాలన అందిస్తామని తెలిపారు.

6న వైసీపీ సమావేశం

హాజరుకానున్న వై.వి.సుబ్బారెడ్డి

ఈనెల 6న జిల్లా కేంద్రంలో వైసీపీ సమావేశం నిర్వహిస్తున్నట్లు బీశెట్టి సత్యవతి, భరత్ తెలిపారు. ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు పరిచయ కార్యక్రమానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశానికి ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి పార్లమెంటు పరిధిలో గల నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని కోరారు. సమావేశంలో వాటర్ ఇన్ ల్యాండ్ అథారిటీ రాష్ట్ర చైర్మన్ దిలీప్ కుమార్, గవర కార్పొరేషన్ చైర్మన్ బోడ్డెడ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, కశింకోట అనకాపల్లి ఎంపీపీలు గొర్లి సూరిబాబు, గున్నయ్య నాయుడు, వైసిపి కార్యాలయ ఇన్చార్జ్ జాజుల రమేష్, కశింకోట జెడ్పీటీసీ శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్‌లో అయ్యన్న విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఇండియన్ టాలెంట్ ఒలింపి యాడ్ -2024లో ఇక్కడి అయ్యన్న స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను కనబరిచి స్కాలర్ షిప్స్, ఎక్సలెన్స్ అవార్డ్సును పొందారు. ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ టెస్ట్ మొదటి రౌండ్ గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగింది. ఈ సంవత్సరం జనవరిలో రెండో రౌండ్ టెస్ట్ జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్‌లో మ్యాథ్స్‌లో 7వ తరగతి విద్యార్థి రాయవరపు చైతన్యరామ్, స్టేట్ 5వ ర్యాంక్ సాధించి టాపర్‌గా నిలిచాడు. అలాగే 3వ తరగతి విద్యార్థిని బండారు కుసుమ కూడా 9వ ర్యాంక్ సాధించి స్టేట్ టాపర్స్‌గా నిలిచారు. 1వ తరగతి విద్యార్థిని రొంగలి హేమశ్రీ 11వ ర్యాంక్, 4వ తరగతి విద్యార్థిని కర్రి చాతుర్య 17వ ర్యాంక్‌లు ఎక్సలెన్స్ మెడల్ అవార్డ్స్ సాధించారు. అలాగే సైన్స్‌లో 8వ తరగతి విద్యార్థిని బొడ్డు సౌజన్య 14వ ర్యాంక్, 7వ తరగతి విద్యార్థిని రొంగలి చైత్రప్రియ 18వ ర్యాంక్స్‌తో ఎక్సలెన్స్ మెడల్ అవార్డులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టరు ఖాశీం అభినందించారు. ఈ సంద ర్భంగా డాక్టరు ఖాశీం మాట్లాడుతూ భవిష్యత్‌లో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నేషనల్ అనలైటికల్ అప్టిట్యూడ్ టెస్ట్ (నాట్), ఒలింపియాడ్స్, నవోదయ, సైనిక్ స్కూల్ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

పారదర్శకంగా ఎన్నికల ముందస్తు ప్రక్రియ

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఓట్ల నమోదు, మార్పులు, చేర్పులు తొలగింపులతో సహా ఎన్నికల ముందస్తు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా పూర్తి చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే వారం ఎన్నికల సిబ్బంది మొదటి రాండమైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. 1000 ఓటర్ల లోపు ఉన్న పోలింగ్ కేంద్రానికి ఒక పి.ఓ, 4 ఓపిఓలు, వెయ్యికి మించితే పి.ఓ., 5గురు ఒపివోలు వుంటారని చెప్పారు. జిల్లా కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు ప్రతి కేంద్రంలో 14 టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాకు సంబంధించిన 6 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు, పార్లమెంటుకు సంబంధించిన 7 (పెందుర్తితో కలిపి) నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు అనకాపల్లిలోనే జరుగుతుందని వివరించారు. సి-విజిల్, ఆర్వోలకు వచ్చిన ఫిర్యాదులు, దినపత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తలకు సంబంధించి ఫిర్యా దులను వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలననుసరించి జిల్లాలో పింఛన్ల పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి), ఐ.ఆర్.గంగాధర్ (కాంగ్రెస్), రుత్తల శంకరరావు (సిపియం), కొణతాల హరనాథబాబు (ఆమ్‌ఆద్మీ), వి.నాగేశ్వరరావు(బిజెపి), కమాండ్ కంట్రోల్ రూమ్ ఇన్చార్జి వి.ప్రసాదు, ఆడిట్‌ఆఫీసర్ గోవిందరాజులు, పశుసంవర్ధకశాఖ ఎడి ప్రసాదరావు, పోస్టల్ బ్యాలట్ నోడల్ అధికారి కె.ఎన్.కుమార్, ఎన్నికలవిభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డిటి రవికుమార్, ఎస్.ఏ. తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామా

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో వాలంటీర్లు జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ చిక్కాల రామారావు సమక్షంలో స్వచ్ఛంద రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ అవ్వా, తాతలకు, ప్రజలకు సేవ చేసే అవ కాశం కల్పించి వాలంటీర్స్‌గా అవకాశం ఇచ్చారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన కూడదని, పాల్గొంటే సస్పెండ్ చేయిస్తాం అని టిడిపి, జనసేన నాయకులు భయపెడు తున్నారని తెలిపారు. ప్రతి నెల ఒకటవ తేదీన అవ్వా, తాతలకు పెన్షన్లు అందించే వాళ్ళమని ప్రస్తుతం 3 వ తేదీ వచ్చిన పెన్షన్లు అందక పోవటంతో అవ్వా, తాతల మాటలకు హృదయం చలించి పోయిందని తెలిపారు. మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలి పించి తిరిగి వాలంటీర్లుగా సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో తిరుమలరాజు నరసింహరాజు, పులగల రాఘవ, బగ్గు వీసన్న, బోడపాటి గోవింద్, బావరపు అప్పారావు, పులగల రాంబాబు, పులగల భద్రరావు, గొర్ల రాజు, చందక గంగరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి గెలిపించాలి

మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ

విశాలాంధ్ర - వి.మాడుగుల: తన తండ్రి బూడి ముత్యాల నాయుడు మాడుగుల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి చూసి తనను గెలిపించాలని మాడుగుల నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఈర్లె అనురాధ కోరారు. బుధవారం ఉదయం ముకుందపురం, వీరవల్లి అగ్రహారం, పోతనపూడి అగ్రహారం, గొటివాడ అగ్రహారం, వీరనారాయణం గ్రామాల్లో పర్యటించారు. ఈర్లె అనురాధ చురుకైన పర్యటన చేస్తూ అందరిని ఆకట్టుకుంటున్నారు. ఎక్కడి నుండో వలస వచ్చిన వారిని ఓటు వేసి గెలిపించవద్దని, స్థానికంగా ఉన్న నాయ కులను గెలిపించాలని కోరారు. తనను తన తండ్రిని ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి గెలిపిస్తే ఇద్దరం కలిసి మాడుగుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్య క్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు తాళపురెడ్డి వెంకట రాజారామ్, వైసీపీ మండల అధ్యక్షులు పెదబాబు, బమ్మిశెట్టి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు, సర్పంచులు కర్రి గణేష్, అల్లాడ నాగేశ్వరరావు, ఎంపిటిసి దండి నాగరత్నం, ఎలగాడ ఈశ్వరరావు, సయ్యపురెడ్డి నారాయణరావు, దొండా నాగమణి, భోగాది శంకర్రావు, భోగాది జోగారావు, దాడి రాజేశ్వరరావు, కోరుకొండ చల్లంనాయుడు, గూడెపు హరికృష్ణ, ఖాతా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి, దివంగత డాక్టర్ బాబూ జగ్జీవనరామ్ 116 వ జయంతి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నియోజకవర్గ ఇంచార్జ్ గంపల చినరాజు కోరారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించుకునే జగ్జీవనరామ్ జయంతి వేడుకలను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుపుకోవాలని సూచించారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని దళితులంతా ఐకమత్యంగా జగ్జీవనరామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట మండల అధ్యక్షుడు కుందూరు కుమార్, నాయకులు తుమ్మలపల్లి కుమార్, ఆరుగుల కొండబాబు, గంపల రాంబాబు, ఆరుగుల రమేష్, శ్రీమంతుల చక్రి, దూలపల్లి సింహాచలం, గంపల బాలకృష్ణ, దూలపల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మండలంలోని అడ్డూరు, నర్సాపురం, శేమునాపల్లి, దుడ్డుపాలెం, డి.బుచయ్య పేట, రాయపురాజుపేట, భోగాపురం తదితర గ్రామాల్లో కేంద్ర పారా మిలటరీ దళాలతో కలిసి స్టేషన్ సి.ఐ. బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుదవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని, గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు సాగించకూడదని తెలిపారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేఖ కార్యకలా పాలు, సమస్యలు సృష్టించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్సై డి.శేఖరం, ఆర్.పి.ఎఫ్. సిబ్బంది, స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - కే.కోటపాడు: స్థానిక రెవెన్యూ కార్యాలయం ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తహశీల్దార్ రమణమ్మ ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతిరోజు అనేక మంది ఈ కార్యాలయానికి వివిధ రకాల పనులపై వస్తుంటారని వారంతా దాహార్తితో ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

జోరందుకున్న ప్రచారాలు

విశాలాంధ్ర - నక్కపల్లి: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాలు జోరందుకున్నాయి. ఈ మేరకు మండలంలో పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వంగలపూడి అనిత బుధవారం గొడిచెర్ల, రమణయ్యపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గతంలో పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధి చేసానని, ఈసారి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ మూర్తుల ఊరేగింపు

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో ఉపమాక మెరక వీధి రామాలయంలో సీతా, రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా బుధవారం ఘనంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లకిలో సీతారాముల వారి ఉత్సవమూర్తులను అలంకరించి, ఉపమాక మాడ వీధిలలో తిరువీధి సేవ నిర్వహించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ, భక్తులు ఆధ్వర్యంలో రామ నామస్మరణతో ఊరేగింపు జరిగింది. అనంతరం వేదపండితులు ఆలయంలో విగ్రహ ప్రతిష్ట శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఎన్నికల ఫిర్యాదులకు గ్రీవెన్స్ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఎన్నికల గ్రీవెన్స్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కమాండ్ కంట్రోల్ కేంద్రం నోడల్ అధికారి, మత్స్యశాఖ డి.డి వి.ప్రసాదు ఒక ప్రకటనలో తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 1950, ల్యాండ్ లైన్ ఫోన్ నం. 08924-226599లకు ఫోన్ చేసి ఎన్నికలకు సంబంధించి ఏ గ్రీవెన్స్‌నైనా తెలియజేయవచ్చన్నారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి గ్రీవెన్స్‌లో తెలియజేయడానికి 24 గంటలు అందుబాటులో వుంటుందని పేర్కొన్నారు.

అసత్య ప్రచారానికి అడ్డుకట్ట వేసిన కేంద్రం

విశాలాంధ్ర - చోడవరం: సార్వత్రిక ఎన్నికలు వేళ మీడియా, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను అడ్డుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఓ వెబ్‌సైట్‌ను రూపొందించారు. Mythvsreality.eci.gov.in అనే వెబ్ సైటు ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎన్నికల సమ యంలో ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించే దిశగా దీనిని రూపొందించినట్లు ఈసి వెల్లడించింది. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంతో పాటు, వెలుగులోకి వచ్చిన అసత్య ప్రచారాలను ప్రజలకు ఈ వెబ్‌సైట్ ద్వారా తెలియ జేస్తామన్నారు.

చోడమాంబిక సేవలో సీఎం రమేష్

విశాలాంధ్ర - అచ్యుతాపురం: అనకాపల్లి బీజేపీ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ బుధవారం చోడమాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు ఎలమంచిలి జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, టీడీపీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షలో చోడవరం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - చోడవరం: నవోదయ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో చోడవరం విద్యార్థులు పి.వీక్షిత్, ఎస్.సోన్నిత, జి.సాయితేజ, డి.రిషాన్‌లు కొమ్మాది నవోదయ స్కూల్‌లో సీట్లు సాధించారు. వీరు జనవరి 28న జరిగిన సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్షలో కూడా తమ ప్రతాభను కనబరచి వరుసగా 300 మార్కులకు గాను 272, 250, 236, 234 మార్కులతో విజయాలు సాధించారని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తెలియజేశారు.

ఘనంగా జగతా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పిసిసి జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పాయకరావుపేటలో ఘనంగా జరిగాయి. మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జగతా శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. మినిస్ట్రీస్ పాస్టర్లు ప్రేమదాస్, ప్రేమ్‌కుమార్, ప్రశాంత్, లిల్లీ తదితరులు జగతా శ్రీనివాస్‌కు శాలువాలు కప్పి ఘనంగా అభినందించారు. అలాగే నియోజకవర్గంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు జగతా శ్రీనివాస్‌కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు.

బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - గొలుగొండ: భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఈనెల 5న జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దాడ లోవరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ డిసిహెచ్ రాజబాబు బుధవారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ మేరకు గొలుగొండ మండలం కొంగ సింగి గ్రామంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాబు జగ్జీవన్ రామ్‌తోపాటు ఈనెల 11న జ్యోతిరావు పూలే 14వ తేదీన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను కూడా జయప్రదం చేయాలని ఈ కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కృష్ణ, రమణ, నాగేశ్వరరావు, వరహాలు రాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పటిష్ట నిఘా

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లి సర్కిల్ పరిధిలో కొత్త అమావాస్య జాతర సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా తీవ్రతను చేశామని నక్కపల్లి సీఐ విజయ్ కుమార్ చెప్పారు. గ్రామాలలో ఎటువంటి సాంస్కృతిక కార్యక్ర మాలు ఏర్పాటు చేసినా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమతులు పొందాలని చెప్పారు. అసాంఘిక, అశ్లీల కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని అన్ని గ్రామాలలో కూడా నిఘా పెట్టామని చెప్పారు. ప్రతీ ఒక్కరూ పండగను ఆనందంగా జరుపుకోవాలని, పండగ రోజున కేసులలో ఇరుక్కుంటే ఇంటి వద్ద తల్లిదండ్రులు ఆందోళన చెందుతారని చెప్పారు. ఆధ్యాత్మిక శోభతో కొత్తమావాస్య పండగను జరుపుకోవాలని సీఐ విజయ్ కుమార్ సూచించారు.

వైసీపీ నాయకులు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పాయకరావుపేట: రానున్న ఎన్నికలకు సంబంధించి వైసీపీ నాయకులు పట్టణంలో ప్రచారం ప్రారంభించారు. రెండు టీములుగా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపి అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. వైసీపీకి ఓటు వేస్తే ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలు తిరిగి అమలు జరుతాయని, లేదంటే పథకాలు తొలగిస్తారని ఓటర్లకు వివరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయంలో ప్రజలు అందుకున్న పథకాలు చూసి ఓటు వేయాలని కోరుతున్నారు. జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ లింగాలతోట కాలనీ, రాజీవ్‌నగర్, అంబేద్కర్ నగర్‌లలో ప్రచారం నిర్వహించగా, నాయకులు ధనిశెట్టి బాబూరావు, జగతా శ్రీను, ధనిశెట్టి సత్య మహేష్ 5,6,7,8 వార్డుల్లో ఇంటింటి తిరిగి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు.

ప్రభుత్వ విధి ధర్మాన్ని సక్రమంగా నిర్వహించండి

విశాలాంధ్ర - చోడవరం: సార్వత్రిక ఎన్నికలు వేళ ఎటువంటి రాజకీయ పెత్తందారులు లేని ఈ నెల రోజులైనను అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ విధి ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని కార్మిక, కర్షక, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ఈ సందర్భంగా రైతు సంఘం, సి.పి.ఐ. జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పల రాజు బుదవారం విలేకరులతో మాట్లాడుతూ ఎటువంటి రా(చ)జకీయ నేతలకు తలొగ్గని సమయం, చేస్తున్న వృత్తి ధర్మాన్ని నూటికి నూరు పాళ్ళు కాపాడే సమయమని అధికారులకు సూచించారు. ఉద్యోగులు చేస్తున్న తమ వృత్తి ధర్మాన్ని కాపాడి, అసలైన ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యతలు గుర్తెరగాలి అన్నారు. అధికారులు, ఉద్యోగులు ప్రజా సమస్యలను పరిష్కరించి, ధర్మాన్ని రక్షించే సమయమిదే అని తెలియజేశారు.

ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండలంలోని అవురువాడ, ఎల్.పొన్నవోలు, జాలంపల్లి పంచాయతీల్లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉందూరు దేవుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వడ్డి రాజకుమార్, మండల బీజేపీ అధ్యక్షుడు ఉందూరు రాజు పర్యటించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, మాడుగుల నియోజకవర్గ అభ్యర్థి పైలా ప్రసాదరావును గెలిపించాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అవురువాడ మాజీ ఎంపిటిసి చక్రవర్తి రాజు, అప్పారావు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ వలసయ్యతో పాటు జాలంపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ పళ్ల శ్రీను, పల్లా నాయుడు, చంటి, కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ దేముడు, చిన్న, గోవిందా, ఎల్.పొన్నవోలు పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ ఎన్నంశెట్టి సత్యరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్ పంచాయతీలో గల జనసేన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.